గంజాయి, డ్రగ్స్ రహిత నగరంగా చేయడమే లక్ష్యం

-ఎక్సైజ్ నిషేధ శాఖ డైరెక్టర్ వి.బి కమలహాసన్‌రెడ్డి

పంజగుట్ట, అక్టోబర్ 24 ప్రభాతవార్త : గంజాయి, డ్రగ్స్ రహిత నగరంగా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకుపోతున్నామని డైరక్టర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వి.బి. కమలహాసన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ విషయంలో ఇప్పటికే తమకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారని డ్రగ్స్ ఫ్రీ నగరంగా చేయాలని ఆయన ప్రతి సందర్భంలో చెబుతున్నారన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన విషయమై ఆయన వార్తతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఇప్పటికే ఆపరేషన్ ధూల్‌పేట్‌ను తమ అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని, చాలా వరకు అక్కడ స్మగ్లర్లు ముఖ్యంగా గంజాయి అమ్మకందారులు, సరఫరాదారులను నిర్మూలించగలిగామని వివరించారు. అక్కడ అధికారులు పూర్తిగా దృష్టిపెట్టడంతో నగరంలో పలు ప్రాంతాలలో విస్తరించారని, దీంతో ఆ దిశగా తాము అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరుగుందన్నారు. నగరవాసుల్ని పట్టిపీడిస్తున్నటువంటి డ్రగ్స్‌ను తుదముట్టడించ డానికి గతంలో తాము వరంగల్‌లో ప్రత్యేక యా క్షన్‌టీంలో ఏర్పాటు చేసి నిర్మూలించగలిగామని, ఆ తరహాలోనే నగరం చుట్టుపక్కల ప్రాంతాలలో కూడా ఇపుడు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పలు ముఠాలను అదుపులోకి తీసుకోవడం జరు గుతుందన్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి,డ్రగ్స్‌పై దాడులు చేస్తున్నా మన్నారు. పెద్దమొత్తంలో గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను పటుస్తకుని సంబంధిత వ్యక్తు లపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నామన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద అన్ని విభాగాల అధికారు లు గట్టి నిఘా ఏర్పాటు చేసినా ఏదోవిధంగా నగరంలోకి గంజాయి వస్తుందని, దానిని నివారించడానికి తమ బృందాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయన్నారు. తెలంగాణాలో గంజాయి సాగు, డ్రగ్స్ తయారీ కేంద్రాలు లేకున్నా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుని అమ్మకాలు నిర్వహిస్తున్నారన్నారు. బెంగుళూరు, గోవా,ఏపీ,ఒడిషా రాష్ట్రంనుంచి గంజాయి సరఫ రా అవుతుందనే విషయం తాము పట్టుకున్న వారు చెబుతున్నారన్నారు. ఒడిషాలోని మల్కాన్‌గిరి ప్రాంతంలో గంజాయి ఎక్కువగా సాగు జరుగుతుందని, అక్కడ నుంచే ఎక్కువగా సరఫరా అవుతుందనే సమాచారం తమవద్ద ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో ఇటీవల తరచుగా పబ్‌లపై తమ సిబ్బంది దాడులు చేస్తున్నారని ఎక్కువ భాగం దొరికిన వారిలో మత్తు పదార్థాలు సేవించడానికి డీజేలే ఎక్కువగా సహకరిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పబ్‌ల యాజమా న్యాలకు తెలియకుండా డీజేలు తమ స్వంత లాభంకోసం కస్టమర్‌లకు మత్తుపదార్థాలను ఎరగా వేసి డబ్బులు దండుకుంటున్నారని, అ లాంటి వారిని గుర్తించి ఇప్పటికే తాము కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. పబ్‌లలో ఖరీదైన ఎన్‌డీఎమ్‌ఎ, కొకైన్ లాంటి ఖరీదైన మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయని ఆయన అభి ప్రాయపడ్డారు. పబ్‌లలో మత్తు పదార్థాలు సేవించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా తరచుగా ట్వాల్ ప్యానల్ టెస్ట్‌లను నిర్వహించడం జరుగుందని, ఈ పరిక్షలో వారం ముందు డ్రగ్ సేవించినా పరిక్షలో పాజిటివ్ ఫలితాలు వస్తాయన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల తాత్కాలికంగా మత్తులో కూరుకుపోయినా..మనిషి పతనానికి దారి తీస్తుందన్నారు. కుటుంబానికి భారమవడమే కాకుండా మొత్తం కుటుంబ సభ్యులు వీరి వల్ల అనేక రకాలుగా ఇబ్బందులు పడతారని, సొసైటీలో వీరిపట్ల ఏహ్యభావం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా యువత ఒక్కసారి వీటికి బానిసలు అయ్యారంటే అందులోంచి బయటకు రావడం చాలాకష్టమని, తద్వారా జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన అభిప్రాయపడ్డారు.

ఏదిఏమైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన విధంగా డ్రగ్స్ ఫ్రీ నగరంగా చేయడమే లక్ష్యంగా తాము, తమ సిబ్బంది ముందుకుపోతున్నామని, ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణ రేపొందించుకుని ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిర్మూలనే లక్ష్యం అంటూ తమ సిబ్బంది నిరంతరం పాటుపడుతున్నారని కమల హాసన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ వార్త

క్రాకర్స్‌అమ్ముతున్నారా..లైసెన్స్ తప్పనిసరి

-తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందే..-పుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య అమ్మొద్దు

-ఓపెన్‌గ్రౌండ్స్,పెద్ద హాల్స్‌లో మాత్రమే అనుమతి -ఫైర్‌సేఫ్టీ నిబంధనలు తప్పక పాటించాలి

-జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 24,ప్రభాతవార్త: దీపావళికి బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తాత్కాలిక ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా షాప్‌పెట్టుకోవడానికి అనుమతి లేదని జిహెచ్‌ఎంసి కమి షనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. ఈమేరకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు రిటైల్‌షాప్‌లకు రూ. 11వేలు ,హోల్‌సేల్ షాపులకు రూ.66వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. బాణాసంచా దుక ణాల నిర్వాహకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది నిబంధనల మేరకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జిహెచ్ ఎంసి నుంచి ముందస్తు అనుమతి పొందా ల్సి ఉం టుందని తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెం టిఫికేష న్ నెంబర్ కొరకు సిటిజన్ సర్వీస్ సెంటర్, జిహెచ్‌ఎంసి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చునన్నారు.

జనావాసాలకు దూరంగా ఉండాలి..

బాణాసంచా షాపులను పుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పా టు చేయరాదని తెలిపారు. కాలనీలు ,బస్తీలకు దూరంగా ఓపెన్‌గ్రౌండ్‌లో, పెద్దహాల్‌లో తగిన ఫైర్‌సేఫ్టీతో షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే మంటలను ఆర్పడానికి వీలుగా అగ్నిమాపక నిరోధక పరికరాలు అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టూపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణాలకు దగ్గరగా ఎట్టిపరిస్థితు ల్లోనూ బాణాసంచా కాల్చకూడదన్నారు. షాపులో ఏర్పాటు చేసే లైట్లు ఇతరత్రా కరెంట్ పరికరాలకు నాణ్యమైన విద్యుత్‌వైర్‌ను వినియోగించాలని సూ చించారు. స్టాల్‌లో ఏదైనా అవాంచనీయ సంఘటన జరిగినట్లయితే స్టాల్‌హోల్డర్‌దే బాధ్యత అని, చట్ట పరమైన చర్యలకు బాధ్యుడని తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్‌లో స్పష్టంగా పేర్కొనడం జరు గుతుందన్నారు.

నిబంధనలు పాటించాల్సిదే..

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సుప్రీంకోర్టు, హైకోర్టు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జారీ చేసే అన్ని ఉత్త ర్వులు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఫైర్‌కా కర్స్ అయిన సిరిస్ క్రాకర్స్, లడీస్ తయారీ, అమ్మకాలు వినియోగించడం నిషేదించడం జరిగిదని, వాటి అమ్మకాలకు అనుమతించరని స్పష్టం చేశారు. జిహెచ్‌ఎంసి యాక్ట్ 1955 ప్రకారం న్యాయస్థానాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శ కాలు ఉల్లంగిస్తే తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్లు, హెడ్ ఆఫీస్ నుంచి అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు.

నగర పోలీసు కమిషనర్ కోర్టుకు హుమయూన్ నగర్ కేసు

-ఇరువర్గాల వాదనలు విన్న సీవీ ఆనంద్

-కేసును వాయిదా వేసిన నగర కమిషనర్

హోదాలో అదనపు మేజిస్ట్రేట్

పంజగుట్ట, అక్టోబర్ 24 (ప్రభాతవార్త): నగర పోలీసు కమీషనర్ సీవి ఆనంద్ గురువారం కమీషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో కార్యనిర్వాహక న్యాయస్థానాన్ని నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో హుమయూనర్ పోలీసుస్టేషన్ ద్వారా కోర్టు ముందు ఉంచిన సమాచారాన్ని పరిశీలించారు. వివరాలలోకెళితే.. నాంపల్లి శాసనసభ్యుడు మహ్మద్‌మజీద్ హుసేన్, కాంనరగెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహ్మద్‌ఫిరోజ్ ఖాన్ ల మధ్య ఆధిపత్యాన్ని చాటుకునేందుకు గట్టి రాజకీయ పోటీ నెలకొంది. ఈనెల 7 వ తేదీన ఎమ్మెల్యే మహ్మద్‌హుసేన్ తన అనుచరులతో కలసి హుమయూన్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోనిని ఫిరోజ్ గాంధీ నగర్‌లో సీసీరోడ్డు యొక్క సివిల్ పనులను పరిశీలిస్తుండగా అదే సమయంలో ఫిరోజ్‌ఖాన్ సివిల్ పనిని తనిఖీ చేయడానికి తన అనుచరులతో కలసి అక్కడకు వచ్చారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు అతని వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రెండు గ్రూపుల అనుచరులు ప్రజల్లో భయాందోళనలు కలిగించారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అంతేకాకుండా ఘటనపై ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. వెంటనే ఈ విషయమై హుమయూన్‌నగర్ పోలీసులు ఘటన పూర్వాపరాలను నగర పోలీసు కమీషనర్ సీవి ఆనంద్‌కు వివరించారు. రెండువర్గాల మధ్య రాజకీయ వైరం ఉందని, వారి మధ్య విబేధాలు ఉన్నాయని వివరాలు తెలిపారు. హుమయూన్‌నగర్ పరిసర ప్రాంతాలలో ప్రజల ప్రశాంతతను ప్రభావితం చేస్తూ శాంతికి విఘాతం కలిగించే చట్టవిరుద్ధమైన. తప్పుడు చర్యల వల్ల ప్రశాంతతకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున కోర్టు వారిని సహేతుకమైన కాలానికి బంధించాలని ఎస్‌హెచ్‌వో హుమయూన్ నగర్ అభ్యర్థించారు. కమీషనర్ ఆఫ్ పోలీసు, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హైదరాబాద్‌కు రెండు గ్రూపుల ప్రతివాదనలు వినిపించారు. వాదనలు విన్న అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సీవి ఆనంద్ అలాంటి రెచ్చగొట్టే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. కేసు తదుపరి విచారణను వాయిదా వేశారు. ఏ వ్యక్తి లేదా సమూహాలలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువమంది ఉంటే ఆ ప్రాంతంలో అశాంతి జరిగే అవకాశం ఉన్నందున నిర్ణీత వ్యవధిలో పేర్కొన్న ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి బాండ్‌ను అమలు చేయమని ఆదేశించడం జరిగింది.

ఎన్ఆర్‌డిపి పనుల పురోగతిపై కమిషనర్ ఇలంబర్తి ఫోకస్

-హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి పనుల పరిశీలన

-ఆర్‌వోబి పనులు, భూసేకరణ త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం

ఉప్పల్‌లో ఫ్లైఓవర్ నిర్మాణపనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబర్తి, సర్ఫరాజ్‌అహ్మద్ తదితరులు

హైదరాబాద్,అక్టోబరు 24,ప్రభాతవార్త: ఎస్ఆర్‌డిపి ద్వారా చేపట్టిన అసంపూర్తిగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి గురువారం పలు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఫలక్‌నూమా ఆర్‌ఓబి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే నల్గొండ ఎక్స్ రోడ్‌ఫ్లైఓవర్, ఉప్పల్ ఫ్లైఓవర్ పనుల ప్రగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైల్వే శాఖ చేపట్టాల్సిన ఫలక్‌నుమా ఆర్‌ఓబి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ ఎక్స్‌రోడ్ ఫ్లైఓవర్ ,ఉప్పల్‌ఫ్లైఓవర్ భూసేకరణ పెండింగ్‌లో ఉన్నట్లు ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిఈ దేవాదనంద్ కమిషనర్‌కు వివరించడంతో భూసేకరణ వెంటనే పూర్తిచేసి ,ఫ్లైఓవర్ నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిషనర్‌తోపాటు ప్రాజెక్ట్ సిఈ దేవానంద్, ఎల్బీనగర్ ,చార్మినార్ జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్‌పాటిల్, వెంకన్న, ఎల్బీనగర్ జోన్ ప్రాజెక్ట్ ఈఈ రోహిణి, ఫలక్‌నూమా , సంతోష్‌నగర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి ,శైలజా ,ఆంజనేయులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో బాలుడి కిడ్నాప్ కలకం

కిడ్నాప్‌కు పాల్పడిన వ్యక్తిని స్థానికులు స్థంభానికి కట్టేసిన దృశ్యం

అత్తాపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : ఓ బాలుడి కిడ్నాప్ కలకలం రేగిన ఘటన గురువారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికుల వివరాల ప్రకారం...హైదర్‌గూడలోని సుభాష్‌చంద్రబోస్ విగ్రహం సమీపంలో పదేళ్ల బాలుడు తన సైకిల్‌పై వెళ్తున్నాడు. ఓ యువకుడు మద్యం మత్తులో అతడి వద్దకు వచ్చి సైకిల్ ఎక్కాడు. కొద్దిదూరం వెళ్లాన బాలుడిని సైకిల్ ఎక్కించుకొని కొద్దిదూరం వెళ్లాడు దీంతో బాలుడు తీవ్ర భయాందోళనకు గురై రోధించగా బాలుడు సైకిల్ దిగి విషయం స్థానికులకు చెప్పడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. పోలీసులు వచ్చి అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో ఉన్న అతడి వివరాలు తెలియాల్సి ఉందని ఇన్స్‌పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఘాటు వాసనలతో జనం ఉక్కిరిబిక్కిరి

-పిసిబికి సమాచారం ఇచ్చిన ప్రగతినగర్ వాసులు

-పెట్రోలింగ్ టీములు ఏర్పాటు చేసిన పిసిబి అధికారి రాజేందర్

జీడిమెట్ల, అక్టోబర్ 24, ప్రభాతవార్త

వాతావరణంలో చల్లబడడంతో పారిశ్రామిక ప్రాంతాల నుండి వెలువడే ఘాటు వాసనలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతినగర్ ప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారు. స్థానికంగా ఎలాంటి కెమికల్స్ పరిశ్రమలు లేకపోయినా వివిధ పారిశ్రామికవాడల నుండి వెలువడుతున్న ఘాటువాసనలు వాతావరణంలో కలలిసి కాలీనలకు విస్తరించడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు లోనయ్యారు. స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. కుత్బుల్లాపూర్ పరిధి గాజులరామారంలోని ప్రగతినగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపని వివరాల ప్రకారం పగ్రతినగర్ ఆలీ సర్కిల్‌లో ఉన్న ఓ ఫార్మా కంపెనీ నుంచి ఉదయాన్నే భారీ ఎత్తున కెమికల్ రసాయనాలకు సంబంధించిన వాయువులను వదలడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరై అస్వస్థతకు గురయ్యారు.

పెట్రోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశాం : పిసిబి అధికారి రాజేందర్

ప్రగతినగర్ ప్రాంతంలో వచ్చిన ఘాటువాసనలపై పెట్రోలింగ్ టీమ్‌లను ఏర్పాటఉ చేసి తనిఖీలు చేస్తున్నామని మేడ్చల్ జిల్లా పిసిబి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజేందర్ తెలియజేశారు. ఘాటువాసనలను కాజుపల్లి పారిశ్రామిక నుండి వస్తున్నట్లు గుర్తించామన్నారు. స్థానికంగా కెమికల్ పరిశ్రమలు లేవని, వాతావరణం చల్లబడడంతో గాలుల ద్వారా ఘాటువాసన వచ్చినట్లు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచినట్లు తెలిపారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

మధుబన్ కాలనీలో ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

చార్మినార్,అక్టోబరు 24 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న ఆక్రమణలను రాజేంద్రనగర్ జిహెచ్‌ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం తొలగించారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు డిఎంసి రవి కుమార్‌ను కలిసి ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదు చేశారు. జిహెచ్‌ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం మధుబన్ కాలనీలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ రహదారులు ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించే ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్‌తో తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

చెరువుల అనుసంధానంతోనే వరదల కట్టడి

-వాటర్ -ఉమెన్ రైట్స్ యాక్టివిస్టు డా.మన్సీబాల్ భార్గవ

-హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో సమావేశం

హైదరాబాద్,అక్టోబరు 24,ప్రభాతవార్త: చెరువులు, నాలాల పరిరక్షణతోపాటు వాటికి పునరుజ్జీవనం కల్పించేందుకు స్వచ్ఛందసంస్థలు , లేక్‌మ్యాన్స్, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పలువురు పరిశోధకులకు హైడ్రా సమావేశాలు నిర్వహిస్తుంది. ఈమేరకు గురువారం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో వాటర్ -ఉమెన్ రైట్స్ యాక్టివిస్టు డా.మన్సీ బాల్ భార్గవతో సమావేశమయ్యారు. నగరంలో చెరువుల పరిస్థితి వాటికి పునరుజ్జీవనం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈసందర్భంగా డా.మన్సీ బాల్ భార్గవ మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణతోనే నగరానికి వదర ముప్పు తప్పుతుందన్నారు. శరీరానికి నాడీ వ్యవస్థ ఎంత ముఖ్యమో.. చెరువులకు నాలా వ్యవస్థ అంతే అవసరమరన్నారు. నాలాలు సరిగా ఉంటే ..వరదనీరు సాఫీగా చెరువుకు చేరుతుందన్నారు. అనుసంధానం ఉన్నప్పుడే ఒకదాని తర్వాత మరోచెరువు నిండుతుందన్నారు. ఆగొలుసు తెగకుండా చూడాలని ఎక్కడైనా ఆటంకాలు ఏర్పడితే వాటిని పునరుద్ధరించాలన్నారు. భారీ వర్షాలు కురువడంతో బెంగళూరులోని చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయని ఇలాంటి పరిస్థితులు నగరంలో తలెత్తకూడదంటే చెరువుల అనుసంధానం, గొలుసుకట్టు చెరువులు ,నాలా వ్యవస్థ సరిగా ఉండాలన్నారు.

మూసీ బాధితులకు బిజెపి అండ : ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



కార్వాన్‌లోని మూసీ బాధితులతో మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్.

- తాకితే కూలిపోయే డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎలా ఇస్తారు

- దక్షిణకొరియా సియోల్‌లో మంత్రుల పర్యటన టూర్‌గా ఎద్దేవా

- బంజారాహిల్స్‌లో మూసీబాధితులకు ఇండ్లు ఇస్తే చర్చలకు సిద్ధం

- రాష్ట్రంలో ప్రజాపాలన కాదు..నిరంకుశ పాలన

మెహిదీపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త : మూసీ బాధితులకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుంది బిజెపి శాసన సభపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు గత 30 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నివాసముంటుంటే రాత్రికి రాత్రే ఇండ్లు కూలుస్తామంటే ఎట్లా అని ప్రశ్నించారు. బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో గురువారం కార్వాన్ నియోజకవర్గం కార్వాన్ కేసరి నగర్, దరియాభాగ్, లంగర్‌హౌస్ రాజీవ్‌గాంధీ నగర్, బాపూనగర్, రాందేవ్‌గూడ ప్రాంతాలలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి మూసీ బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్‌లు మాట్లాడుతూ..రాష్ట్రంలో దొరలపాలన పోయి నిరంకుశ పాలన మొదలైందన్నారు. ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజల ఇండ్లు కూల్చడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు బడాబాబుల చేతుల్లో ఉన్నాయని, వాటిలో ఉన్నటువంటి నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఏండ్లతరబడి కష్టపడి, పైసాపైసా కూడబెట్టిన డబ్బులతో పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకుంటే వాటిని రాత్రికిరాత్రే కూల్చాతామంటే ఊరుకునేది లేదన్నారు. మూసీ బాధితులందరికి బంజారాహిల్స్, జూబ్లిహిల్స్‌లలో ఇండ్లు నిర్మించి ఇస్తే వారిని ఇక్కడి నుంచి ఖాళీ చేయిస్తామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తే గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాకితే కూలిపోతాయని ఎద్దేవ చేశారని, నేడు మూసీ బాధితులను డబుల్ బెడ్‌రూం ఇండ్లలోకి ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్నటువంటి మహానగరంలో అలజడి సృష్టించడానికి మూసీ సుందరీకరణ పేరుతో ప్రభుత్వం డ్రామాలాడుతుందన్నారు. మూసీ సుందరీకరణ చేయడానికి మంత్రులు దక్షిణ కొరియాలని సియోల్‌లో పర్యటించాల్సిన పనిలేదని, వారి పర్యటన ఒక టూర్‌గా అభివర్ణించారు. నగరంలో అనేక మురికి వాడలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలని సూచించారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ మూసీని సుందరీకణ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వీరి వెంట నాయకులు బిజెపి కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల గోవర్ధన్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, డిజ్వర్ సింగ్, బండారి రాధిక, అనీల్‌చారి, సునీల్ యాదవ్, కట్ల అశోక్, పూర్ణచంద్రర్‌రావు, గంజి రఘునాథ్ మూసీ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎవ్వరూ అధైర్య పడ్డొదు

-ఎంపి ఈటల రాజేందర్

అత్తాపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : ఎవ్వరూ అధైర్య పడ్డోదు బిజెపి వారికి అండగా ఉంటుందని ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ మూసి పరివాహక ప్రాంతాలలో కార్పొరేటర్ తొకల శ్రీనివాస్,ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా అధ్యక్షుడు నర్సింహా రెడ్డిలతో కలిసి ఎంపి ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ మేరకు బాధితులతో మాట్లాడి వారికి మనోధైర్యం నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల మాట్లాడుతూ....పేదల ఇల్లు కూల్చితే సహించేది లేదని వారికి బిజెపి అండగా ఉంటుందని హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం డబ్బు సంచుల కోసం సిఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని పేదల భూములు లాక్కొని పెత్తందార్లకు కట్టబెట్టే యోచన ప్రభుత్వం చేస్తుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. శుక్రవారం (నేడు) బిజెపి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. బిజెపి నాయకులు ప్రేమ్ రాజ్ , మల్లారెడ్డి,శ్రీధర్,మల్లేష్,బొక్క బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మహాధర్నాను విజయవంతం చేయాలి

-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

కరపత్రాలను పంపిణీ చేస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: ముసీబాధితులకు బిజెపి అండ పేరుతో, బాధితులకు న్యాయం కోసం పార్టీ శుక్రవారం చేపట్టబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇందిరాపార్కు వద్ద కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా జరుగబోతోందని అన్నారు. గురువారం మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ అరుంధతినగర్, సబర్మతినగర్ ప్రాంతంలో కార్పొరేటర్ పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, సీనియర్ బిజెపి నేతలు శ్రీకాంత్, ఎం.ఉమేశ్, ఆనంద్‌రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ముసీనది ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఇళ్ళను కూల్చివేసి వారిని అన్యాయానికి గురిచేస్తోందని విమర్శించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు మెరుగైన భద్రతా చర్యలు తీసుకోవాలి

-ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ కె.సుధీర్‌కుమార్ రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాలు పెరిగిపోతున్నాయని, ఈ ప్రమాదాల నియంత్రణకు మెరుగైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గురువారం చిక్కడపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన ప్రసంగించారు. ఒక్క 2022లోనే దేశంలో 461312 రోడ్డు ప్రమాదాలు నమోదు అయ్యాయని, వీరిలో 168491 మంది మరణించారని, అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ప్రమాదాలు 12శాతం, మరణాలు 9శాతం పెరిగాయని, ఈ ప్రమా దానంతర పరిణామాలు లెక్కలేనన్ని ఉంటాయని, వ్యక్తులు దీర్ఘకాలిక వైకల్యంబారినపడితే, కుటుంబాలు ఊహించలేని నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతిరోజు వివిధ ఆసుపత్రులలో ప్రమాదాల కారణంగా ప్రాణాంతక గాయాలు, వైకల్యాలు, ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తుల సంఖ్య పెరిగిపోతోందని, రోడ్డుభద్రత అనేది కేవలం ట్రాఫిక్ చట్టాలను అనుసరించడం కంటే చాలా తక్కువ అని, తీవ్రమైన ప్రమాదాల నుంచి బయటపడిన వారు కోలుకోవడానికి సుదీర్ఘకాలం పట్టవచ్చని అభిప్రాయపడ్డారు. బాధితులు, వారి కుటుంబాలపై మానసిక ప్రభావాలు సంవత్సరాల తరబడి కొనసాగుతున్నాయని, ఇది రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రోడ్డు భద్రతాప్రమాణాలను అనుసరించడం వల్ల ప్రమాదాల ఫ్రీక్వెన్సీ, తీవ్రత రెండింటిని గణనీయంగా తగ్గించవచ్చని, సీటుబెల్టు, హెల్మెట్‌లు ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌లను అనుసరించడం, ఏకాగ్ర తరహిత డ్రైవింగ్‌ను నివారించడం, రోడ్డుపై ఓపికగా ఉండడం వంటి సాధారణ చర్యలు లెక్కలేనన్ని ప్రాణాలను రక్షించగలవన్నారు.

మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముఠాజైసింహాను సత్కరిస్తున్న మాజీ సిఎం కెసిఆర్

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ గురువారం సాయంత్రం బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహాతో కలిసి మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటివరకు చేస్తున్న కృషిని కెసిఆర్ అభినందించారు. పార్టీ పురోభివృద్ధికి కృషి చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కెసిఆర్ సూచించారు.

కాంగ్రెస్ నాయకులు పాండు రంగారావుకు నివాళి



సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.పాండు రంగారావు చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చార్మినార్, అక్టోబరు 24 ప్రభాతవార్త : పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.పాండు రంగారావు 23వ వర్ధంతి కార్యక్రమం గురువారం రాజన్న బావి సమీపంలోని రెయన్‌బో ఆశ్రమంలో ఆయన కుమారుడు మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్వర్గీయ ఎస్.పాండు రంగారావు చిత్ర పటానికి క్రాంతి కుమార్, అనాధాశ్రమం బాలికలు కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనాధ ఆశ్రమం బాలకలకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సాయి షిండే, వి.యజత్, అభిలాష్‌లు పాల్గొన్నారు.

పన్ను వసూల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..

పంజగుట్ట, అక్టోబర్ 24 (ప్రభాతవార్త): ఆస్తిపన్ను వసూల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి హెచ్చరించారు. గురువారం జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది మొక్కుబడిగా వసూళ్ళు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జోనల్ పరిధిలో కోట్లాది రూపాయలు ఆస్తిపన్ను బకాయిలు ఉన్నాయని, ఆ విభాగం అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దాదాపు 60 కోట్ల రూపాయలు పన్ను వసలూ చేయాల్సి ఉండగా కేవలం 5 కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేయడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అనుకున్న నలక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ లోటు లేకుండా పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఖైరతాబాద్ పరిధిలోని అన్ని సర్కిళ్ళ అధికారులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు సమస్యల పరిష్కారంపై బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న సోషల్ వర్కర్ జెట్టీ ఉమేశ్ తదితరులు

విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో నిలపాలి

-రానున్న రోజుల్లో 10వ ర్యాంకు సాధించాలి
-ఉద్యోగులు,విద్యార్థులతో నూతన ఉపకులపతి సమావేశం

అత్తాపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని జాతియ స్థాయిలో అత్యుత్తమ పది సంస్థలలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం 37వ ర్యాంకులో ఉందని రానున్న మూడేళ్లలో విశ్వవిద్యాలయం పది లోపు ర్యాంక్ సాధించాలని ఆయన సూచించారు. ఈ మధ్యనే ఉపకులపతి బాధ్యతలు స్వీకరించిన ఆల్దాస్ జానయ్య గురువారం రాజేంద్ర నగర్ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఉద్యోగులు, విద్యార్థులో సమావేశం అయ్యారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఉపకులపతి సహాయ ఇప్పటికి తాను 15 బాధ్యతలు చేపట్టానని వివరించారు. తనకు ఈ అవకాశం కల్పించిన కులపతి, రాష్ట్ర గవర్నర్ ,ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,వ్యవసాయ మంత్రిలకి జానయ్య ధన్యవాదములు తెలిపారు. సమిష్టి కృషితో విశ్వవిద్యాలయాన్ని ముందుకి తీసుకెళ్లదామని పిలుపునిచ్చారు. జనవరి లోగా విశ్వవిద్యాలయ అధికారుల పదవులని భర్తీ చేస్తామన్నారు. సాంకేతిక అర్హత లేకపోయినా కొన్న ప్రైవేట్ సంస్థలు వ్యవసాయ కోర్సులలో ప్రవేశాలు చేపట్టడం దురదృష్టం అన్నారు. సామాన్యులకి వ్యవసాయ విద్యని అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రత్యేక కోటా సీట్లు భారిగా పెంచి, ఫిజులు సగానికి తగ్గించామని వివరించారు. విశ్వ విద్యాలయంలోని ఖాళీలని ప్రభుత్వ విధానాలకి అనుగుణంగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామని జానయ్య తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటుమన్నారు. తనకి ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవని, విశ్వవిద్యాలయం చట్టం తనకు బైబిల్ అని స్పష్టం చేశారు. తాను పూర్తి ప్రజాస్వామిక విధానాలని అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకుంటానని తెలిపారు. ఇదే మాతృక విశ్వవిద్యాలయం అని త్వరలోనే వజ్రోత్సవం నిర్వహిస్తామని ప్రకటించారు. టాసా అధ్యక్షుడు ప్రొఫెసర్ విద్యాసాగర్, బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అమృత రెడ్డి, విద్యార్థుల ప్రతినిధులు పూజ, బాలకోటి, పూర్వ విద్యార్థుల ప్రతినిధి కవి రాజ్‌లు ప్రసంగించారు. జాయ్యని అభినందించారు. ఆయన సారథ్యంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధిలో సాగాలని తమ అంశాలని సానుకూలంగా పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

-ఎమ్మెల్యేకు కేఎన్ఆర్ సేవా దళం వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా, ప్రతినిధులు

ఆమనగల్లు, అక్టోబర్24, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కేఎన్ఆర్ సేవా దళం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్‌బాబా, జిల్లా ప్రతినిధి విజయ్‌రాథోడ్, తాళ్ళ రవిందర్‌ల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాల ప్రజలు ఆర్టీఓ, సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ, ఏసీపీ కార్యాలయాల సేవలు పొందాలంటేసుధీర్ఘప్రయాణం చేయవలసి వస్తుందని వివరించారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాల ప్రజలు ఆర్టీఓ కార్యాలయ సేవలు, ఏసీపీ సేవలకు షాద్‌నగర్ ప్రాంతం, మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నం పట్టణం, సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ సేవలకు మహేశ్వరం, ఇబ్రహీంపట్నంపై ప్రాంతాలపై ఆధారపడవలసి వస్తుందన్నారు.

ప్రయాణ భారంతోపాటు వ్యయప్రయాసాలకు గురికావడమే కాకుండా, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పూర్వపు సమితి ఆమనగల్లులో ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే వినియోగదారులకు దూరభారం తగ్గడమే కాకుండా సకాలంలో పనులను చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాడిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాలుగు మండలాలకు అనువైన ప్రాంతమైన ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజన్‌కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మండల మాజీ వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఉన్నారు.

వైభవంగా శ్రీతిరుమలనాథ స్వామివారి రథోత్సవం

పూడూరు,అక్టోబరు 24, ప్రభాతవార్త అక్టోబరు : పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమల నాథస్వామి ఉత్సవ (జాతర)కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు గురువారం తిరుమలనాథరథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారి అద్వర్యంలో జరిగిన శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 5గంటలకు ఆలయంనుండి ప్రారంభమైన స్వామివారి రథోత్సవం గ్రామంలో వీధివీధిన కలియ తిరుగుతూ మందగడ్డ వరకువెళ్లి 11గంటలప్రాంతంలో తిరిగి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అడుగ ుడుగున దండకాలు వేస్తూ, గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొడుతూ, భజనలు, కోలాటాలువేస్తూ స్వాగతం పలికారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డితో కలిసి మాజీ ఎంపిపి మల్లేశం, పరిగి నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ మారుతీకిరణ్ బూనేటి, రాష్ట్రరెడ్డి సంఘంఅధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు బద్దూరి వెంకటేశ్వంరెడ్డి తదితరులు వేరువేరుగా దర్శించుకొని శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజనమండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో పెద్దఉమ్మెంతాల్ గ్రామంఅంతా తిరుమలనాథ స్వామివారి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకునిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.

పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో తిరుమలనాథ స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

బహిరంగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా అరెస్టు..

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కూకట్‌పల్లి మెట్రో వద్ద బహిరంగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా అగడాలను పోలీసులు గుట్టు రటున్న చేశారు. కూకట్‌పల్లి సర్కిల్‌లో పోలీసుల తనిఖీలు నిర్వహించారు. కూకట్‌పల్లి మెట్రో కింద న్యూసెన్స్ చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు 38మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. మెట్రో స్టేషన్ కింద బహిరంగంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. మెట్రో వద్ద వ్యభిచారం నిర్వహిస్తున్న 38మంది మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడియాలో కూకట్‌పల్లి గర్ల్స్ పేరుతో ముఠా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేసి పెట్టి ముఠా వ్యభిచారం చేస్తున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి పోలీసులు ఎస్వోటీ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో 38మందిని పట్టుకున్నట్లు వెల్లడించారు. నలుగురు ట్రాన్స్‌జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దీనిపై కూకట్‌పల్లి గర్ల్స్‌ని పోలీసులు బైండోవర్ చేశారు. బైండోవర్ అంటే.. చట్ట వ్యతిరేక పనులు చేయమని బాండ్ పేపర్‌పై వారితో లిఖిత పూర్వకంగా హామీ తీసుకుని సొంతపూచీకత్తుపై విడుదల చేస్తారు. దీనినూ బైండోవర్ అని పోలీసులు వివరించారు. నలుగురు ట్రాన్స్‌జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-శానిటేషన్ అదనపు కమిషనర్ సమీక్ష

అత్తాపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే పారిశుధ్య సిబ్బందికి మంచిపేరు వస్తుందని శానిటేషన్ ఏసి రఘు ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌ను ఏసి రఘు ప్రసాద్ సందర్శించారు. అనంతరం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిసి రవి కుమార్‌తో కలిసి పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఏసి రఘు ప్రసాద్ మాట్లాడుతూ....నవంబరు మొదటివారం నుండి పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది డోర్ టు డోర్ 100శాతం చెత్తను సేకరించాలన్నారు. రోడ్లమీద వ్యర్థాలు, చెత్త తొలిగింపుపై సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది కలిసి కట్టుగా పనిచేసి స్వచ్ఛ రాజేంద్రనగర్‌కు కృషి చేయాలన్నారు. అదేవి ధంగా ఎస్ఎటి ఆటోల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ, గ్రీన్ వేస్ట్ క్లియరెన్స్‌పై రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణపై సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపకులపతి జానయ్యకు సన్మానం

అత్తాపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్.జనయ్యని బిసి ఉద్యోగులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.రాములు, డా.రజనీకాంత్, డా.సమీర్ కుమార్, ఉపేందర్, పద్మావతి ,శ్రీనివాస్ చారి, రాజయ్య, సతీష్, నాన్ టీచింగ్ ఉద్యోగులు మహేశ్వర్, డిఆర్ నాన్ టిచింగ్ డిప్యూటీ కంట్రోలర్ సత్యనారాయణ, మహేష్ ,సూపర్‌డెంట్ అసోసియేషన్ సభ్యులు భిక్షపతి అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి దశరథ్, జాయింట్ సెక్రెటరీ రమేష్, కృష్ణ, సంతోష్ ,జనార్ధన్‌లు పాల్గొని వైస్ ఛాన్స్‌లర్‌ను సన్మానించారు.

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు

షాబాద్,అక్టోబర్ 24, ప్రభాతవార్త : మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చర్లగూడ, కేసారం తదితర గ్రామాల్లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పిస్తే, కల్పించిన హక్కులను కాలరాయాలని మనువాదుల చెంత చేరిన మందకృష్ణ మాదిగ తన సొంత స్వలాభం కోసం ఒక కుట్రపూరిత విధానంతో బీజేపీతో చేతులు కలిపి రిజర్వేషన్లను తూట్లు పొడచాలని కుట్ర చేస్తున్న మందకృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వ మైన బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే వరకు మాలలు సంఘ టితమై ఈనెల 27న జరిగేహాలో మాల ఛలో నాగర్‌కర్నూల్ సభను వి జయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశేఖర్, ఎల్లయ్య, శ్రీనివాస్, నర్సింలు, రాజు, సమతా సైనిక్‌దళ్ జిల్లా నాయకులు వెంకటేశ్, కృష్ణ, ప్రవీణ్ .

అసైన్మెంట్ ,పోడు భూముల సమస్యలకు పరిష్కారం

-పోడు భూములకు లబ్ధి చేకూరేలా చర్యలు

చౌడపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త : చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్, మందిపాల్ గ్రామాలలో అసైన్మెంట్, పోడు భూముల సమస్యల పరిష్కారానికి రైతులతో ఏర్పాటు చేసిన సభలో డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ .టి.రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లు పాల్గొని రైతుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులంతా ఏకాభిప్రాయంతో ముందుకు వస్తే, పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతుందని అలాగే అధికారులకు సహకరించాలన్నారు. రైతులు నష్ట పోకుండా పథకాలు చేకూరేలా చూస్తామన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....మక్త వెంకటాపూర్, మందిపాల్ గ్రామాలలో గల సర్వేనెంబరు 49,208లలో ప్రభుత్వ రికార్డుల పరంగా విచారణ జరిపించి పట్టాలను అందేలా చూస్తామని, ప్రభుత్వ గైరాన్‌లో భూమి ఉంటే అసైన్మెంట్ ద్వారా అవకాశం ఉంటే పట్టా ఇస్తామని, ఫారెస్ట్ రేంజ్‌లో ఉంటే ఆరెఫ్ఓర్ ద్వారా పరిశీలించి పత్రాలు అందిస్తామన్నారు అడి షనల్ కలెక్టర్‌లింగ్యనాయక్, డిఎఫ్ఓ ప్రతీమ, ఎ.డి సర్వే రామ్ రెడ్డి, ఆర్డిఓ వాసుచంద్ర, సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్, సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, మాజీ జడ్పిటిసి రాందాస్, నాయకులు నాగరాజు, శివశంకర్, సలీం, వెంకట్, శేఖర్, రైతులు, పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE XII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT; AT SECUNDERABAD
O. S. No. 122 of 2024

Between:
Beram Srinivas ...Plaintiff
And
Sadineni Vikas & All others concerned ...Defendants

To
All Other Concerned,

Please take notice that our client **Beeram Srinivas S/o Late Vijay Kumar**, has filed the above suit O.S. No. 122/2024 on the file of the Hon'ble XII Additional Chief Judge, City Civil Court at Secunderabad against Sadineni Vikas S/o Sadineni Srikanth & All others concerned seeking relief to pass a Judgement and Decree declaring our client viz: Beeram Srinivas as Legal Heir of his parents viz., Late. Beeram Vijay Kumar and Late Smt. Beeram Bucheswari in respect of the Schedule Properties-A to D i.e. **(1)** H.No. 2-4-675 (Old No.2/J) admeasuring 57-53 Sq.yards comprising G + Upper 2 Floors situated at Ramgopalpet, Nallagutta, Secunderabad, **(2)** H.No. 2-4-623 (Old No.104/J) admeasuring 59-16 Sq.yards, situated at Ramgopalpet, Nallagutta, Secunderabad, **(3)** H.No. 2-4-584 House bearing Block No. 43/J admeasuring 57-33 Sq.yards situated at Ramgopalpet, Nallagutta, Secunderabad, and **(4)** H.No.2-4-585 (Old No.J-45), admeasuring 52-53 Sq.yards, situated at Ramgopalpet, Nallagutta, Secunderabad and the same is posted to **20-11-2024.** In case, if any other person or persons have any right, title, claim or interest or objection in respect of aforementioned Schedule Properties, they may appear before the Hon'ble XII Additional Chief Judge, City Civil Court at Secunderabad on **20-11-2024 at 10.30 A.M,** otherwise the Hon'ble Court will be pleased to pass an appropriate Order in the above case.

//BY ORDER OF THE COURT//

KANTEM NANDAIAH
K. VINOD CHAKRAVARTHY
Advocates
Mobile No. 9347219248

PUBLIC NOTICE

Please take notice that my clients **Mrs. Savita Ramesh and 2 others** have filed the above declaration suit OS.No. 4567 of 2024, in the Honble XXI Junior Civil Judge AT City Civil Court, Hyderabad. As per the directions of this court vide Orders in IA No. 874/2024 Dt. 23-10-2024, the public in general is hereby notified that if you have any objections to the above mentioned suit please appear before the said court on **05-11-2024 at 10:30 a.m.** as otherwise the matter will be decided in your absence. Therefore, if any person or persons having any interest or right over the said suit shall file their objections if any by appearing on the said date.

(By order of the Hon'ble Court)

VENKAT PRASAD UKKALAM (18917)
V. SRINIVAS,
Sunil Palnitkar,
G. V. Narayana Reddy,
S. Amruth Kiran
Advocates
302, MJR Elite, Lumbini Enclave, Gachibowli, K.V. Ranga Reddy District-500032
Contact: 8885043336 / 8985995859

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client a reputed Home Finance Company decided to grant loan to **Sri Mukkera Kumara Swamy, S/o Mukkera Rajaiah,** on his approaching my client to purchase Schedule of Property mentioned below along with Smt. Mukkera Laxmi, from P.C. Shanthamma W/O Samuel Philipose, claiming as owner having purchased through Sale Deed Doc. No. 4206/2006 dated 06.11.2006 registered before SRO, Chikkadapally. Smt. P.C. Shantamma purchased from Pagadala Premalatha through Sale Deed Doc. No. 4206/2006 dated 06.11.2006, Pagadala Premalatha by way of Gift Settlement Deed Doc. No. 3891/2003 dated 16.12.2003 from Pagadala Usha Sai, Pagadala Usha Sai purchased from Nipam Vipul Kumar through Sale Deed Doc. No. 3602/2002 dated 26.12.2002 and Nipam Vipul Kumar purchased from Dayaneshwar Neemkar and others represented by GPA Shankar Rao Neemkar through Sale Deed Doc. No. 189/1993 dated 27.01.1993, the original of which is reported to be unavailable / not provided and all documents registered before SRO, Chikkadapally.

Any person/s, Financial Institutions, Banks having right, title, objections or claims in respect of schedule of property shall submit their claims within 7 days from the date of publication to the undersigned along with documentary evidence and no claims shall be entertained thereafter.

SCHEDULE OF PROPERTY

All that Flat No. 104(D), on Ground Floor bearing Municipal No. 1-1-5/104 of "Sri Sai Krupa Apartments" admeasuring 950 Sq.Ft including common areas, balconies along with undivided share of land of 27.48 Sq.Yds out of 84.44 Sq.yds in the premises bearing Municipal Nos 1-1-5, 1-1-5/D, 1-1-5/E, 1-1-5/F and Part of 1-1-4 to the Eastern side, situated at Bakaram, Hyderabad, Telangana **and bounded by: Boundaries of Plot:** NORTH: RBI Quarters; SOUTH: Road 20'; EAST: Road; WEST: Road; **Boundaries of Flat: North:** Flat No.106, South: Flat No.102; East: Corridor; West: Open to sky

Sd/- Dr. C.S. CHAKRAVARTHY
ADVOCATE
Chamber at Ground Floor, H.No.16-11-16/T/4, "Master's Nilayam", West Prashanth Nagar, Moosarambagh, Hyderabad-500 036, Telangana State.
Cell No. 9391046708, 7901240898

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT

నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన రైల్వే మజ్దూర్ యూనియన్ నేత ప్రభుచరణ్

నామినేషన్ దాఖలు చేస్తున్న ప్రభుచరణ్

కంటోన్మెంట్,అక్టోబర్ 24 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో నామినేషన్‌ను రైల్వే మజ్దూర్ యూనియన్ ఆర్.ఎం.యు.ప్రధాన కార్యదర్శి ప్రభుచరణ్,అధ్యక్షుడు రామ్‌ప్రభు,కోశాధికారి రామారావ్‌ల ఆధ్వర్యంలో గురువారం దక్షిణ మధ్య రైల్వేఛీఫ్ పర్సనల్ ఆఫీసర్ రావ్‌కు వినతిపత్రం అందజేశారు.

కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రభుత్వ రంగ శాఖల్లో ఉన్నతాధికారుల తనిఖీలు

ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అటు పోలీస్ స్టేషన్, ఇటు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీల పర్వం కొనసాగుతుంది. వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయనే నేపంతో కుత్బుల్లాపూర్‌లోని ఆగస్టు నెల నుంచి సర్వే నెంబర్ 55 నుంచి 226 (171 సర్వే నెంబర్లలో) రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి ఏర్పడింది. ఈ విషయమై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్టర్ అశోక్‌తో కలిసి సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరిస్తున్నారు.

దుండిగల్ పీఎస్‌ను సందర్శించిన సిపి

మొక్కలు నాటుతున్న సీపీ అవినాష్ మహంతి

దుండిగల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి గురువారం దుండిగల్ పీఎస్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పీఎస్‌ను సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించి, స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. అనంతరం పీఎస్ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో రాజీలేదన్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శ్రీనివాసరెడ్డి, దుండిగల్ సిఐ పి.సతీష్, ఎస్ఐలు శంకర్ రాం మోహన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ..

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మేయర్ నీలాగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మెమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డితో కలిసి 23మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో ఆయా డివిజన్‌లలో అభివృద్ధి పనులు, కావలసిన మౌలిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ పనులు వాటి పూర్తి వంటి కీలక ప్రధాన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్‌కు ఆకుల సతీష్ ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్

నిజాంపేట్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావుకి వరంగల్‌లో (హన్మకొండ) కలిసి సస్పెన్షన్‌పై వివరించడమే కాకుండా తాను పార్టీ సిద్ధాంతంతో గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి నిజాంపేట్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న నాపై కొందరు పార్టీలో వ్యక్తులు కక్షపూరితంగా, పార్టీ రాజ్యాంగం విరుద్ధంగా (ఆర్టికల్ 25) జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, మరో ముగ్గురు గ్రామ కమిటీ అధ్యక్షులు అర్హత లేకున్నా ఎలాంటి నోటీసులు గానీ, విచారణ జరపకుండా సస్పెన్షన్ చేయడంపై సవాల్ చేస్తూ గత నాలుగు సంవ్సరాలు నిజాంపేట్ కార్పొరేషన్ పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో, కక్షకట్టి కొందరు ప్రయోజనాల కోసం చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ ధర్మారావు ఫిర్యాదుని పరిశీలించి, రాష్ట్ర అధ్యక్షులు వారితో చర్చించి పార్టీ నియమ నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ గత మూడు నెలల నుంచి నలుగురుని సస్పెండ్ చేయడం వల్ల పార్టీ నష్టపోవడంపై కూడా ఆలోచించాలని ఆకుల సతీష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నలస్ల జయశంకర్, అరుణ్‌రావు, చందు, ముఖేష్, శ్యామ్‌కుమార్‌రెడ్డి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓసి పేదల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ఏ శక్తులు అడ్డుకోలేవు

-కరుణాకర్‌రెడ్డి హెచ్చరిక

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జి.కరుణాకర్‌రెడ్డి

సైఫాబాద్, అక్టోబరు 24 ప్రభాతవార్త: అగ్రవర్ణ పేదలకు కల్పించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ఏ శక్తులు అడ్డుకోలేవని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. 5 సంవత్సరాల క్రితం మేజర్ జనరల్ సిన్హా నివేదిక ఆధారంగా 124వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ ఆమోదించబడిన ఈ రిజర్వేషన్‌లపై కొంత మంది అక్రోశం వెలిబుచ్చుతూ వ్యతిరేకించడం తగదన్నారు. గురువారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుంచి రిజర్వేషన్‌ల వ్యవస్థ వల్ల కొన్ని లక్షల మంది విద్యా, ఉద్యోగ అవకాశాలు ఓసిలు కోల్పోయిన ఏనాడు రిజర్వేషన్‌లను వ్యతిరేకించలేదని, ఇతర సామాజిక వర్గాలకు నష్టం కలగకుండా కేవలం అగ్రవర్ణాలలోని పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కల్పిస్తే ఎందుకు కడుపు మంట అని ప్రశ్నించారు. సామాజిక వివక్ష అంతరించి పోయి, ఆర్థిక వివక్ష కొనసాగుతున్న నేపథ్యంలో ఆర్థిక వెనుకబాటు ప్రాతిపదికన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని ఆయన గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మంది నిరుపేద ఓసిలను ఆర్థికంగా అదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే లక్ష కోట్లు కేటాయించి, జాతీయ ఓసి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లపై సమాజాన్ని తప్పుత్రోవ పట్టించి వ్యతిరేకించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, అగ్రవర్ణ పేదల రిజర్వేషన్‌లను అడ్డుకోవాలని చూస్తే మొత్తం రిజర్వేషన్‌ల వ్యవస్థను సమీక్షించాలని ఆందోళనలు ఉధృతం చేస్తామని జి.కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లపై తక్షణమే శాసన సభలు, పార్లమెంట్‌లో చర్చించి అగ్రవర్ణ పేదలపై ఉన్న అపోహలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పటేళ్ళ నాగిరెడ్డి, డాక్టర్ ఎస్.కరుణాకర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న మహిళలకు తోడ్పాటు అందించాలి

మాధవికు ఉచితంగా కుట్టు మిషన్ పంపిణి చేస్తున్న శ్రీకర్‌శర్మ

సైఫాబాద్, అక్టోబరు 24 ప్రభాతవార్త:

మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ చెప్పారు. కష్టాల్లో ఉన్న మహిళలను అదుకోవడం మానవ ధర్మమని, చేయూత నివ్వడం ద్వారా మహిళలు, కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. బోడుప్పల్‌కు చెందిన బిక్షపతి ఇటీవల కారు ప్రమాదంలో దివ్యాంగుడు కావడంతో ఆయన కుటుంబం రోడ్డున పడింది. భార్య, ముగ్గురు ఆడపిల్లలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. కనుకుంట్ల వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీకర్‌శర్మ గురువారం నాడిక్కడ బిక్షపతి భార్య చింతకింద మాధవికి ఉచితంగా కుట్టుమిషన్ పంపిణి చేశారు. శర్మ మాట్లాడుతూ ఈ కుట్టుమిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవాలని ఆమెకి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా, కృష్ణమూర్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వచన కవిత అధ్యయన శిబిరం

నాంపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఉచిత కవచన కవిత అధ్యయన శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జూర్రు చెన్నయ్య గురువారం తెలిపారు. నవంబరు 24 ఆదివారం జరుగనున్న ఈ శిబిరంలో ఇప్పటికే కవిత్వ రంగంలో కొంత కృషిచేసిన వారికి వస్తు, శిల్ప పరమైన శిక్షణ ఇవ్వడం కోసం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కవులు ఇప్పటివరకు వెలువరించిన తమ కవితల వివరాలు తెలియజేస్తూ మచ్చుకు ఒక కవితను 9603727234 వాట్సాప్ నంబరుకు పంపుతూ తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. సీనియర్ కవులు, విమర్శకులు ఈ శిబిరంలో కవిత్వ నిర్మాణ పద్ధతుల గురించి, కవిత్వంలో ఉండవలసిన ప్రామాణిక అంశాల గురించి వివరిస్తారని చెన్నయ్య తెలిపారు.

బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా షిండె ఆనందరావ్ పటేల్

ముషీరాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త: బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షిండె ఆనందరావ్ పటేల్ నియమితులవటం హర్షనీయమని మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ అన్నారు. ఈమేరకు ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా షిండె ఆనందరావు పటేల్‌కు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి సీతక్కకు, తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ధన్యవాదములు తెలియచేశారు. మాజీ ప్రజాప్రతినిధుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఆనందరావు పటేల్ బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కూడా నియమ నిబద్ధతతో బాద్యతలు నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మూసీ బాధితులకు బిజెపి అండ

-మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పాతబస్తీ మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,బిజెపి నాయకులు

చార్మినార్,అక్టోబరు 24 ప్రభాతవార్త :

మూసీ నది పరివాహక బాధితులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం పురానాపూల్ సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతాలను గురువారం ఆయన చార్మినార్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ బాధితులకు ఎవరికి అన్యాయం జరగకుంగా బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్,గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్,చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఎస్.ప్రవీణ్ కుమార్,మాజీ రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,సీనియర్ బిజెపి నాయకులు టి.ఉమా మహేంద్ర, సురేందర్,కునాల్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశంకు 'భీమన్న పురస్కారం'

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశంకు 'భీమన్న పురస్కారం' ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: భీమన్న సాహితీ నిధి, కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ డాక్టర్ బోయిభీమన్న 114వ జయంతి సభ గురువారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ వెల్దండ నిత్యానందరావు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశంకు 'భీమన్న పురస్కారం' ప్రదానం చేసిన రూ.25వేల నగదు పారితోషికాన్ని అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పూర్వ పోలీసు ఉన్నతాధికారి సుంకర సత్యనారాయణ, ప్రముఖ రచయిత్రి, తెలుగు స్త్రీసేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ గురజాడ శోభాపేరిందేవి, ప్రముఖ సినీ, టీవీ నటి సుమిత్రా పంపన, నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.పుష్పలత, ఎ.సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పేరిణి నృత్య గురువు పేరిణి సందీప్ శిష్యబృందం నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

శ్రీ షిర్డి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :

బోరబండ స్వరాజ్ నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో 29వ శ్రీ షిర్డి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు కలవల సత్యనారాయణ రావు తెలిపారు. నవంబర్ 1వ తేదీన శుక్రవారం ఉదయం 7గంటల నుండి పంచామృత అభిషేకం, 8గంటలకు స్వామి వారిక పూలతో అలంకరణ, 11:30గంటలకు హారతి, మధ్యాహ్నం 12:00గంటలకు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మద్యంమత్తులో పోలీసులను చితకబాదిన యువకులు

-యువకుల అరెస్ట్ .. స్టేషన్‌కు తరలించిన పోలీసులు

పంజగుట్ట, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

పూటుగా మద్యం సేవవించి రోడ్లపై నానా హంగామా చేస్తున్న యువకులను అటుగా వెళుతున్న పోలీసులు ఆపడానికి ప్రయత్నించగా వారు పోలీసులపై తిరగబడి, పోలీసులను చితకబాదిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్ కాలనీ గణపతి కాంప్లెక్స్ సమీపంలోని శాలివాహననగర్‌లో బధవారం అర్ధరాత్రి సమయంలో అన్నదమ్ములైన కార్తీక్,అశోక్‌తో పాటు వారి స్నేహితుడు మోహన్‌లో ఫుల్‌గా మద్యం సేవవించారు. మద్యం సేవించిన వారు మద్యం మత్తులో రోడ్లపై నానా యాగీ చేయడంతో పాటు పెద్దగా అరుస్తూ స్థానికంగా విపరీతమైన గోల చేశారు. అసలే అర్ధరాత్రి కావడంతో నిద్రలో ఉన్న స్థానిక నివాశితులు వీరి గోలకు భయకంపితులయ్యారు. అదే సమయంలో అటుగా వచ్చిన బ్లూకోట్స్ పోలీసులు రాజు,శేఖర్‌లు ఈ హడావుడి గమనించి అక్కడకు చేరుకున్నారు. ఫుల్‌గా మద్యం సేవించి ఉండడంతో వారిని పోలీసులు బ్రతిమలాడి ఇళ్ళకు వెళ్ళండి అని చాలాసేపు ప్రయత్నించారు. ప్లీజ్ రాత్రివేళల్లో మిగతా వారికి ఇబ్బందులు కలిగించకండి అని వేడుకున్నా వారు వినకుండా మరింత రెచ్చిపోయారు. ఇలా అయితే స్టేషన్‌కు రావలసి ఉంటుంది అని పోలీసులు చెప్పడంతో మమ్మల్నే స్టేషన్‌కు తీసుకుపోతారా అంటూ పోలీసులపై తిరగబడి చితకబాదారు. అపుడే ఈ గొడవకు అక్కడకు చేరుకున్న స్థానికులు ఎంతచెబుతున్నా వినకుండా పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించారు. వెంటనే ఈ విషయమై కానిస్టేబుల్స్ జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసునమోదు చేసుకుని ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. ముగ్గురు యువకులలో ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాగా, మరో యువకుడు డీజేగా పనిచేస్తున్నట్లు సమాచారం.కేసునమోదు చేసుకుని జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్

పర్వత్‌నగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పోరేటర్ సబీహగౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు బస్తీల కాలనీలలో పాదయాత్రలు చేసి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహగౌసుద్దీన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ బస్తీలో పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బస్తీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసిరోడ్డు పనులను పరిశీలించారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని బస్తీల కాలనీలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తమ శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్.బ్రహ్మ,పార్వతమ్మ,యోగిరాజు స్వామి, పాల్గొన్నారు.

ఆంధ్ర భాషా సాహిత్యంలో ఉద్దండ పండితులు పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్

ప్రసంగిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, చిత్రంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త:

శేషేంద్రశర్మ సంస్కృత ఆంధ్ర భాషా సాహిత్యాలలో ఉద్దండ పండితులు అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా గుంటూరు శేషేంద్రశర్మ యాదిలో సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య గౌరీశంకర్ మాట్లాడుతూ శేషేంద్ర కవిత్వం గ్రాంధికం అనిపించినప్పటికీ ఆయన ప్రగతిశీల సామ్యవాదశీలి అని అన్నారు. ఇందుకు ఉదాహరణ రక్తరేఖ, మండేసూర్యుడు, నాదేశం నా ప్రజలు వంటి రచనల ద్వారా సుదీర్ఘ కవితాకావ్యాలు రచించారన్నారు. ఆయన ఎవరికి తలవంచనీ కవి అని, ఆయనకు బిరుదులు, పురస్కారాలు అందుకే దక్కలేదేమో అని అన్నారు. సముద్రం ఒకరి కాళ్ళ ముందు నిలబడి మొరగదు అనే కవిత శేషేంద్ర వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, కళాభిమాని వి.వెంకటరావు, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను గౌరవించి సత్కరించడం ఉత్తమ సంస్కారం

-వంగాల బాలరాజ్‌గౌడ్

'కృష్ణారావు స్మారక జీవన సాఫల్య పురస్కారాలు' ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం ఉత్తమ సంస్కారమని, కళాకారుల వల్ల జాతీయ సమైక్యత పరిఢవిల్లుతుందని ఆదర్శకిరణం పత్రిక సంపాదకులు వంగాల బాలరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక కవి ఉమ్మడిశింగు కృష్ణారావు జయంతి సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు 'కృష్ణారావు స్మారక జీవన సాఫల్య పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం, బహుభాషా కవిసమ్మేళనం కార్యక్రమం గురువారం గానసభ ఆవరణలో గుండవరపు హన్మంతరావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా వంగాల బాల్‌రాజ్‌గౌడ్ హాజరై ప్రముఖ సంగీత గురువు, రమ్యరాగ తరంగిణి నిర్వాహకురాలు కపిల వరలక్ష్మి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రచయిత పీసపాటి నాగేశ్వరశర్మ(అమరావతి)లకు జీవన సాఫల్య పురస్కారాలు అందించి గౌరవించారు. ప్రముఖ రాధాకుసుమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, పురస్కారోగ్రహీతలు ప్రసంగించారు. కోకాభవాని, విజయ్‌కుమార్‌ల సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో కవులను సత్కరించారు. నిర్వాహకులు బండారుపల్లి రామచంద్రరావు, డాక్టర్ లలితవాణి, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం. మరియు తేదీ: 18/DB/EE/అల్వాల్ సర్కిల్/GHMC/2024-25, తేదీ: 24.10.2024

మనిపేరు: కమ్యూనిటీ హాల్/టాల్ రూమ్‌ను మరమ్మతులు, కల్వర్ట్ పునర్నిర్మాణం, పిల్లలకు ఆట సామాగ్రి ఏర్పాటు, CC తో రోడ్డు పునరుద్ధరణ, CC రోడ్డు వేయుట. అంచనా మొత్తం రూ.లక్షలలో: 121.20, ప్రారంభ తేది మరియు సమయం : 28.10.2024న మ.2.00గం., బిడ్ సీల్తరణకు చివరి తేది మరియు సమయము: 04.11.2024న మ.2.30గం., EE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.5805-PP/CL/Advt/1/2024-25 తేదీ: 24.10.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC.

PUBLIC NOTICE

General Public are hereby informed that I have lost my sister-in-law's **Ms Baddi Tarakeshwari D/o. Late B Venkat Rao** R/o. Flat No 305, 5th floor, H.No. 1-9-1114 to 1117 Shobha Pavani Arcade, Vidyanagar, Hyderabad 500044 Telangana State all original Registered Documents i.e i) Sale deed bearing Document No 4693 of 2003 dt 17/09/2003 of SRO Saroornagar, ii) Link Sale Deed Doc No 3613 of 1995 dt 10/10/1995 of SRO Hayathnagar (Hyderabad East) iii) Receipt (R.T.D.M) bearing Doc No 691 of 2002 dt 27/02/2002 of SRO Saroornagar iv) Receipt (R.T.D.M) bearing Doc No 690 of 2002 dt 27/02/2002 of SRO Saroornagar (v) Deposit of Title Deed bearing Doc No 4707 of 2001 dt 28/11/2001 of SRO Saroornagar (vi) Deposit of Title deed Doc No 4706 of 2001 dt 28/11/2001 of SRO Saroornagar, (vi) Receipt (R.T.D.M) bearing Doc No 3766 of 2001 dt 19/09/2001 of SRO Saroornagar (vii) Deposit of title deed bearing Doc No 1889 of 2000 dt 08/05/2000 of SRO Saroornagar (viii) Release of Mortgage Rights bearing Doc No 1887 of 2000 dt 10/05/2000 of SRO Saroornagar (ix) bearing Doc No 3295 of 1997 dt 22/11/1997 of SRO Saroornagar in respect of Premises No 5-5-184/P53 (new) 5-5-1209 (old) constructed Plot No 53 admg 266.6 sq yards in Sy No 15, Situated at Ganesh Nagar Colony, in Sahebnagar Khurd Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District under L B Nagar Circle GHMC, Telangana State while I was on my way to my advocate's office at Kacheguda on my Two wheeler Honda Activa (Grey color) bearing M V Registration No TS 09 EL 5319) on 22/10/2024 after I reached advocate office the bag containing original documents at 1800 hrs was found missing. In this regard

మధు యాష్కీని కలిసిన నూతన కమిటీ

-సౌభాగ్య నగర్ కాలనీ అధ్యక్షుడిగా డాక్టర్.రాము

వనస్థలిపురం అక్టోబరు24,ప్రభాతవార్త : బిఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని రత్ లవత్ రాము ప్యానల్ విజయం సాధించింది. కాలనీ అధ్యక్షుడిగా డాక్టర్ రాము,ప్యానల్ సభ్యులుగా విద్యా రెడ్డి,రజనీకాంత్ ,అశోక్ కుమార్,విక్కీ,పాండు రాజు,సుధీర్, వెంకట్ రెడ్డి,తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్. రాము మాట్లాడుతూ....త్వరలో పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.కాలనీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ,అధికారుల సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు.అనంతరం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీని మర్యాదపూర్వకంగా నూతన కమిటీ కలిశారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

వనస్థలిపురం అక్టోబరు24,ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని బచ్‌పన్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,వనస్థలిపురం ఇన్స్‌పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.11వ ఢిల్లీ మెగా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బచ్‌పన్ విద్యార్థులకు బహుమతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా విద్యార్థులు సర్టిఫికెట్లు ,మెడల్స్‌ను అందుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ...పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాత్ర మారువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పవల్లి,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

వనస్థలిపురం సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

వనస్థలిపురం అక్టోబరు24,ప్రభాతవార్త : వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంగం నూతన కార్యవర్గం ఏర్పడింది.అధ్యక్షుడిగా రేణిగుంట జగదీష్ కుమార్ గుప్తా ,ప్రధాన కార్యదర్శిగా కొలిశెట్టి సంజయ్ కుమార్,అసోసియేట్ అధ్యక్షుడిగా బీరం శ్రీధర్, గౌరవాధ్యక్షుడుగా కొలిశెట్టి లక్ష్మయ్య,బుదోల్ అశోక్ కుమార్ గౌడ్, కె.శాంతప్ప,నీళ్ల అంజన కుమార్ గౌడ్,ఉపాధ్యక్షుడుగా నరసింహ రాజు,ఎన్.జాన్,కల్వ బాలరాజ్ గుప్తా,సత్తయ్య గౌడ్,జాయింట్ సెక్రటరీలుగా భాస్కర్ రెడ్డి,సురేష్ బాబు,కాటం క్రాంతి గౌడ్, శ్రీధర్ నాయకుడు ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సాయి కిరణ్, ఇంద్రసేనా రెడ్డి,వెంకటేష్,సుధాకర్ రెడ్డి,కోశాధికారిగా మిట్టా రాంమోహన్ ,ఆఫీస్ సెక్రటరీగా నందకిషోర్,పబ్లిసిటీ సెక్రటరీగా ఆకాష్, సభ్యులుగా రాజు గౌడ్,సత్యనారాయణ,సంతోష్,వెంకటేష్, సంతోష్‌లు నియమితులయ్యారు.కాలని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత : రామ్ కోటేశ్వర రావు

సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మర్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్,దేవాలయం చైర్మన్ రామ్ కోటేశ్వర రావు,తదితరులు

మలక్‌పేట అక్టోబరు24,ప్రభాతవార్త : ఆధ్యాత్మిక భావనలలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మలక్‌పేట మున్సిపల్ కాలనీ సాయిబాబా దేవాలయం చైర్మన్ వేమూరి రామ్ కోటేశ్వర రావు పేర్కొన్నారు.గురువారం సాయిబాబా దేవాలయంలో ఫ్రూట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూధన్ తదితరులతో కలిసి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజ నిర్వహించారు.అనంతరం డైరెక్టర్ బండి మధుసూధన్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామ్ కోటేశ్వర రావు మాట్లాడుతూ...దేవాలయంలో ప్రతి నిత్యం పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవి కుమార్,చెగిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి,ద్వారక మోహన్,తదితరులు పాల్గొన్నారు.

వీరా రెడ్డి కాలనీ ముంపు సమస్యకు పరిష్కారం

: కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని వీరారెడ్డినగర్ కాలనీలో వర్షపు నీటి ముంపు సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. గురువారం సమస్య ఉన్న ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీరారెడ్డినగర్‌లో వర్షం వచ్చిన సమయాల్లో ఇండ్లలోకి నీరు వస్తుండేదని తరుచు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని కార్పొరేటర్ పేర్కొన్నారు. దీంతో రూ. 10లక్షల వ్యయంతో వర్షపు నీటి పైపులైన్ పనులను వేయించడం జరిగిందన్నారు. దీంతో సమస్య పరిష్కారం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, కాలనీ వాసులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 24 ప్రభాతవార్త: హయత్‌నగర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయుర్వేద దినోత్సవం-2024 థీమ్‌ను పురస్కరించుకుని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డిఅన్నారం ఆధ్వర్యంలో ప్రపంచ ఆయుర్వేద ఆవిష్కరణల వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.జి.పి.ప్రసాద్ హాజరై కాలనీవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయుర్వేదం మానవుని జీవితంలో భాగమన్నారు. యుగాల నుంచి ఆయుర్వేద చికిత్సలు మానవాళి మనుగడకు దోహదం చేస్తున్నాయన్నారు. ఇలాంటి వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం సభ్యులు హరినాథ్‌బాబు, యాదిరెడ్డి, బుచ్చిరెడ్డి, ఆయుర్వేద వైద్యులు డా.సంతోష్‌మానే, డా.బార్గవి, డా.సింధు, డా.చంద్ర మోహన్ పాల్గొన్నారు.

సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారం...

హయత్‌నగర్, అక్టోబరు 24 ప్రభాతవార్త: సాధ్యమయినంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధి శ్రీనివాస కాలనీలో గురువారం పర్యటించిన ఆయన కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతోందన్నారు. దీంతో దుర్వాసన వస్తోందని, దోమలు ఎక్కువై వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. కాలనీలో అవసరమైన చోట వీధిదీపాలు లేకపోవడంతో చిన్నపిల్లలు, మహిళలు రాత్రి వేల ఇళ్లనుంచి బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సాధ్యమయినంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుదర్శన్, సభ్యులు కృష్ణ, నర్సింహ, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

హయత్‌నగర్, అక్టోబరు 24 ప్రభాతవార్త: మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న సీడీఎంఏ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సంఘ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్మికులకు 26వేల కనీస వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పారిశుద్ధ్య సేవలో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని, ప్రమాదంలోమరణించిన కార్మికులకు 25 లక్షల భీమాను అమలు చేయాలని, దహన సంస్కారాలకు 30 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ధర్నాకు కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

ఘనంగా ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవం

హయత్‌నగర్, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్యసమితి కీలక పాత్ర పోషిస్తోందని హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ అన్నారు. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో కళాశాలలో ఐక్యరాజ్యసమితి-సమకాలీన పరిస్థితులు మరియు ప్రపంపశాంతి అనే అంశంపై పోస్టర్ మేకింగ్ పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రపంచ మానవాళి అభివృద్ధికి ఐక్యరాజ్య సమితి దాని అనుబంధ సంస్థల ద్వారా విశేష కృషి చేస్తోందన్నారు. అనంతరం విద్యార్థులు తాము తయారు చేసిన పోస్టర్లను ప్రదర్శించి అభిప్రాయాలను తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధ్యాపకులు డా.శ్రీవతి నాయుడు, డా.వి.నాగరాజు, డా.ఈ.యాదగిరిరెడ్డి, డా. ఇందిర, డా.నరసింహ, డా. ఎస్.గంగాధర్. డా.సత్యనారాయణ, డా. సుబ్రమణ్యం, డా. గీతానాయక్ పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తకుండా పనులు చేయాలి : పవన్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా పనులు సక్రమంగా చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ వాటర్‌ట్యాంక్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీలైన్ పనులను కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్‌లైన్ పనులలో సరైన లెవెల్స్ చూసుకుని వేయాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలని కోరారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రవీందర్‌వర్మ, ఏఈ స్రవంతిరెడ్డి, బిజెపి నాయకులు సుందర్‌నారాయణ, సత్యనారాయణ, తోట మహేందర్‌యాదవ్, గట్టు మహేష్, నరసింహా, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

28న బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర సదస్సు ఈనెల 28న ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటి సబ్యుడు బొడ్డుపల్లి కృష్ణ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, డాక్టర్ నిరంజన్, మాజీ రాజ్యసభ సబ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టి.చిరంజీవి, ఎమ్మెల్యే కే.సాంబశివరావు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్, టి.వెంకటరాములు పాల్గొంటారని తెలిపారు. సదస్సులో రాష్ట్రంలోని దేశంలోనూ బీసీలను, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, వైద్య రంగాలన్నిటిలో వెనుకబడి తీవ్రఅన్యానికి గురవుతు బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలపై అవలంబిస్తున్న విధానాలపైన, జనగణలో కులగణన చేపట్టి, చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపు అంశాలపై సదస్సులో చర్చ జరుగుతుందన్నారు. బీసీల సమస్యల సాధ నకై తగు కార్యాచరణ, ప్రణాళిక సదస్సు రూపొందించబడు తుందని, రాష్ట్ర నలుమూలల నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి : శ్రీవాణి

ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంభిక మల్లికార్జునస్వామి ఆలయం పాలక మండలి ప్రమాణ స్వీకారం విషయంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి గురువారం దేవాదాయశాఖ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం పాలక మండలి ఏర్పాటు విషయాన్ని స్థానిక కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వాలని, దీనిని పట్టించుకోకుండా దేవాదాయ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఇంచార్జీ ఈఓ శ్రీనివాస్ రావు, నరేందర్‌లు ఇష్టానుసారంగా వ్యవహరించాలని ఫిర్యాదు చేశారు. ఆలయ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో శ్రద్ధ లేని దేవాదాయశాఖ అధికారులు ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవాదాయశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. దీనిపై దేవాదాయశాఖ ఉప కమిషనర్ కృష్ణవేణి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, సీనియర్ నేతలు బుర్ర రాజేశ్వర్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

26న బీరప్ప ఆలయం హుండీ లెక్కింపు

ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : ఉప్పల్ బీరప్పగడ్డంలోని బీరప్పస్వామి ఆలయం హుండీ లెక్కింపు ఈనెల 26న చేపడుతున్నామని ఆలయ కమిటి నేత కర్రె శ్రీనివాస్, గొరిగె మల్లేష్‌లు తెలిపారు. బీరప్పస్వామి ఆలయంలో జరిగే ఈ సమావేశంలో కురుమ కులస్థులు పాల్గొంటున్నారని, అదే రోజు కురుమ సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కురుమ సంఘం నేతలు హాజరుకావాలని ఆయన కోరారు.

అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన అమెరికా ప్రతినిధులు

అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన అమెరికా ప్రతినిధి బృందం సభ్యులు

ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలోని నాచారం ఇందిరానగర్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని గురువారం అమెరికాకు చెందిన ప్రతినిధి బృందం సందర్శించింది. అమెరికాకు చెందిన బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్, ఎన్ఐఎన్ టీమ్ సభ్యులు, అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న పోషక ఆహారం వివరాలు తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో జరిగే కార్యక్రమాల గురించి వారు అడిగి తెలుసుకున్నట్లు అంగన్‌వాడి కేంద్రం నిర్వహకులు సునీతరెడ్డి తెలిపారు. పిల్లల పోషణ, ఆరోగ్య పరిస్థితిపై వారు ఆరా తీసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ మీటూకపూర్; జోనాధన్ గోర్‌స్టెయిన్, రుచిక సచ్‌దేవ, హెలెన్ ఒల్సేన్, సునీత కృష్ణన్, పూజ, ఎన్.అల్లప్ప, నరసింహులు, అల్వాల్ ప్రాజెక్ట్ సిడిపిఓ స్వాతి, ఉప్పల్ సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటరమణ, టీచర్ స్వాతి, బాల మణి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో అనుమానాస్పద స్థితిలో మేకలు, కోళ్లు మృత్యువాత

మృత్యువాత పడ్డ మేకలు, కోళ్లు

సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: జీవనోపాధి కోసం ఓ వ్యక్తి పెంపకం చేస్తున్న మేకలు, కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగాయి. వివరాల్లోకి వెళ్తే.. వి. నర్సింహ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి బడంగ్‌పేట్ లోని మౌంట్ కార్మెల్ పాఠశాల సమీపంలో నివసిస్తూ స్థానికంగా దొడ్డి ఏర్పాటు చేసుకొని మేకలు, కోళ్లు పెంచుతున్నాడు. అయితే గురువారం ఉదయం చూసే సరికి దొడ్లో దాదాపు 15కి పైగా మేకలు, 25కి పైగా కోళ్లు ఆకస్మికంగా మృత్యువాత పడి ఉన్నాయి. దీంతో ఆందోళన చెందిన నర్సింహ మీర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించాడు. మేకలు, కోళ్ళ మృతితో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ ఈ మేరకు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పోక్సో కేసులో యువకుడికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష

సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ వెంటపడి అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ యువకునికి కోర్టు మూడేళ్ళ కఠిన కారాగార శిక్షను విధించింది. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 వ సంవత్సరంలో జరిగిన కేసులో ప్రైవేటు ఉద్యోగం చేసుకునే సైదాబాద్ ఉప్పరిగూడ చావుని ప్రాంతానికి చెందిన గడ్డం సాయికుమార్ (20) ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించాడు. ఈ క్రమంలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో అతనిపై పోక్సో కేసు నమోదు అయ్యింది. ఈ నేపథ్యంలో విచారణ పూర్తికాగా ఎల్‌బినగర్ లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి పద్మావతి నిందితుడైన సాయికుమార్‌ను దోషిగా పేరొ ్కంటూ మూడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించారు.

25న మెగా ఉచిత వైద్య శిబిరం

ఎల్.బి.నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట ఆర్యవైశ్య సంఘం కొత్తపేట సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన కొత్తపేట మారుతినగర్ సంక్షేమ సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి. విజయరంగ తెలిపారు. ఎల్‌వి. కుమార్ సహాయ సహకారంతో ఉచిత శిబిరం నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో బిపి, షుగర్, క్యాన్సర్, దంతములు, కంటి జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మూసి బాధితులకు బిజెపి అండ

-ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

ముసారంబాగ్‌లో ముసి పరివహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకట్ రమణా రెడ్డి,తదితరులు

మూసి బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి,కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి,కొత్త కావు అరుణ సందడి సురేందర్ రెడ్డి తదితరులు

మలక్‌పేట అక్టోబరు24,ప్రభాతవార్త : మూసి బాధితులకు బిజెపి అండగా ఉంటుందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.గురువారం మూసి పరివాహక ప్రాంతం వెంబడి మూసారాంబాగ్ ,ఈస్ట్ ప్రశాంత్ నగర్ ,ఫ్రెండ్స్ కాలనీ ,శాలివాహన నగర్,వడ్డెర బస్తీ, అంబేద్కర్ బస్తి,వాంబే కాలనీ ,అజంపుర ముసానగర్ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు బంగారు స్రుతి ,సుభాష్ చంద్ర,కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి,కొత్త కావు అరుణ రవీందర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి తదితరులు మూసి పరివాహక ప్రాంతాలలో పర్యటించి మూసి నిర్వాసితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ....సుమారు 40 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతాలలో నివసిస్తున్నామని,తమను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఇబ్బందులకు గురవుతామని పేర్కొన్నారు.తమకు ఈ ప్రాంతాంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు.వాంబే కాలనీలో గతంలో ప్రభుత్వం కట్టించి ఇచ్చిన ఇళ్లను కూల్చివేస్తామని ప్రస్తుత ప్రభుత్వం పేర్కొనడం సరి అయింది కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ఆలోచించాలని,ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సమంజసం కాదన్నారు.తాము పేద ప్రజల పక్షాన ఉంటామని స్పష్టం చేశారు.పేద ప్రజలను తరలించే ముందు ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడి వారికి పూర్తి అవగాహన కల్పించాలని ప్రజలకు నచ్చ చెప్పి తరలించాలని సూచించారు.రాత్రికి రాత్రి దొంగల్లా వచ్చి తరలిస్తే భావ్యం కాదన్నారు.ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు.కష్టపడి కట్టుకుని ఇళ్లను,అనుమతి ఇచ్చిన ఇళ్లను కూలగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హంగామా చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలకు షార్ట్ మెమొరీ అని భావించి వారిని రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో ఉంటే చనిపోతారని పేర్కొనడం జరిగిందని,ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి తరలిస్తున్నారని ఆరోపించారు.ఇటువంటి కార్యక్రమాలు చేపట్టే ముందు ప్రజలను ప్రతిపక్షాలను పిలిపించి మాట్లాడాలని,ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు .పేద ప్రజలకు బిజెపి ఇబ్బంది కలగకుండా చూస్తుందని ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెనోవేషన్స్ చేయాలని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వచ్చి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వంజరి వినోద్ కుమార్,లింగాల హరి గౌడ్,బొక్క మధుసూధన్ రెడ్డి,రామచందర్,వెంకటేశ్వర్లు,రమేష్ రెడ్డి, దినేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారుల 'మొద్దు' నిద్ర?

-ఐదంతస్తులు నిర్మించిన కనిపించలేదా?
-అధికారుల చేతివాటం కారణంగానే అక్రమ నిర్మాణాలు
-ముడుపులు ముట్టకపోతేనే చర్యలు

అక్రమ భవన నిర్మాణం దృశ్యం

అక్రమ నిర్మాణానికి సీజ్ వేస్తున్న అధికారులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: అక్రమ నిర్మాణాల విషయంలో ముడుపులు ముట్టక పోతేనే టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 5 అంతస్తుల భవనాలు నిర్మాణం పూర్తి అయిన తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు దిగడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఎటువంటి అనుమతులు లేని ఐదు బహుళ అంతస్థుల భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేయడం పట్ల ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేస్తూనే ఏడాది కాలం నుంచి నిర్మాణం పనులు జరుగుతుంటే అధికారులు ఏం చేశారని కూడా ప్రశ్నిస్తున్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్, సిరిపురి కాలనీ, బీఎన్ రెడ్డి కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన బహుళ అంతస్థుల ఐదు బిల్డింగ్ లను సీజ్ వ్యవహారం పలు విమర్శలకు దారితీస్తోంది. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు మరికొందరికి ముడుపులు ముట్టని కారణంగానే టౌన్ ప్లాన